“మీలో ఎవరూ మీ భుజాలపై ఏ ఆచ్ఛాదనా లేకుండా ఒకే వస్త్రములో సలాహ్ (నమాజు) ఆచరించకండి”

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీలో ఎవరూ మీ భుజాలపై ఏ ఆచ్ఛాదనా లేకుండా ఒకే వస్త్రములో సలాహ్ (నమాజు) ఆచరించకండి”.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఎవరైనా ఒకే వస్త్రం ధరించి భుజాలను, భుజము మరియు మెడ మధ్య భాగాన్ని, కప్పి ఉంచకుండా, బహిర్గతం చేస్తూ నమాజు ఆచరించడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు. ఎందుకంటే భుజాలు “ఔరహ్”లో భాగం (ఔరహ్ అంటే శరీరములో అంటే తప్పనిసరిగా కప్పి ఉంచవలసిన ప్రైవేట్ శరీర భాగాలు) కానప్పటికీ, ఔరహ్ భాగాలను కప్పడంతో పాటు వాటిని కప్పడం కూడా సాధ్యమే. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు నిలబడి, సలాహ్ ఆచరిస్తున్నపుడు, ఆయన గౌరవానికి మరియు ఆయన ఘనతకు దగ్గరగా ఉంటుంది.

http://sunnah.global/hadeeth/te/show/10639